8 [illegible] ([illegible]) [illegible]
[illegible] 0 [illegible]

9 [illegible] ([illegible]) [illegible]

10 [illegible] ([illegible]
[illegible]) 0 [illegible] 0

11 [illegible] ([illegible]) 0 1 0

12 నందనందనశతకము ([illegible]) 0 [illegible] 0

13 [illegible] 0 [illegible] 0

14 [illegible] 0 [illegible] 0

15 ఆంధ్ర[illegible] ([illegible]
[illegible]) 0 5 [illegible]

16 సూర్యశతకము ([illegible]) 0 [illegible] [illegible]

17 [illegible] ([illegible]) [illegible] 10 [illegible]

18 [illegible] ([illegible]) 2 [illegible] 0 4 0

19 [illegible] ([illegible]
[illegible]
[illegible]) 0 4 [illegible]

20 [illegible] 0 [illegible] 0

21 [illegible] ([illegible]) [illegible]
[illegible] 1 0 0

22 [illegible]
[illegible] 0 [illegible] [illegible]

[illegible]
[illegible]
[illegible]

భక్తచింతామణి

॥

ఇది

రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి

మొదటితరగతి కళాశాలయందు

నాంధ్రోపాధ్యాయులుగా నుండి

విశ్రాంతి నొందిన

వద్దాది సుబ్బారాయనిచే

రచియింపఁబడి ప్రకటింపఁబడియె.

౧౨ వ కూర్పు.

రాజమహేంద్రవరము.

శ్రీ కృష్ణా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

౧౯౨౧

 [దీని వెల ౦-౫-౦

రెండవకూర్పు! విక్రమోర్వశీయము. చక్కనిఅచ్చు!



ఇది కాళిదాసమహాకవి విరచితమునకుఁ దెలుఁగు. అప్సరసయగు నూర్వశిని రాక్షసుఁడొకరుఁ డపహరించి యంతరిక్షమార్గమునఁ గొనిపోవుచుండఁగా నామెతోడిచెలికత్తెలమొఱ్ఱవిని యాకాశగమనమునఁ బ్రావీణ్యము గల పురూరవశ్చక్రవర్తి యారక్కసు నుక్కడంచి యామెను విడిపించిన కారణమునఁ బరస్పరానురాగ మంకురించి వారిరువురును వివాహము చేసికొనిరి. ఈవిషయమే బహువిధచమత్కారములు గలుగునట్లుగా రసపోషణము చేసి యైదంకముల నాటకముగాఁ గవి రచియించినాఁడు. శృంగారరసప్రధానమైనట్టి యీనాటకమునందలి భావములు మిక్కిలి పేశలములు. రసగ్రహణలాలసుల కిది యవశ్యము పఠనీయము. ఏతన్నాటకమునందలి పద్యములు మచ్చునకిట నొకటి రెండు చూపఁబడుచున్నవి.

దీనివెల రు. 0—8—0 అణాలు మాత్రమే!

తే. గీ. స్యందనక్షోభమునఁ జేసి యిందువదన
యంస మంసముతోడ రాపాడెఁగానఁ
దలఁప నీభుజ మొక్కటే ధన్య మితర
మైనమే నెల్ల భూమికి నతిభరంబు. తృతీయాంకము.

చ. తొలకరినీలమేఘ మిది, దుష్టనిశాటుఁడు గాఁడు; దాన ను
జ్జ్వల మగునింద్రచాప మిది, సత్యము దానవువిల్లు గాదు; కే
వలమును వర్షధార లివి, బాణపరంపర గాదు; సైఁడిగీ
టిలఁ దలఁపించుమిం చిది, హృదీశ్వరి యూర్వశి గాదు రూఢిగా, చ. అం.

చ. కొడుకు మొగంబుఁ జూచి మదిఁ గుందక యూరటఁ జెందియుండఁగాఁ
బడఁతుక! నీవియోగ మనివార్యత నిప్పుడ సంభవించెఁగా!
మిడిమిడి గ్రీష్మతాపమున శమింప నవాంబుదవృష్టిఁ గాంచి యు
త్సుకతఁ జెట్టుపైఁ బిడుగు భీకరభంగిని బడ్డకైవడిన్. పం. అం

భక్తిచింతామణి

కృత్యాది.

శ్రీమద్భూమనభశ్చ్రమండలవిభాసీ! సచ్చిదానందమూ
ర్తీ! మాయాపరికల్పితాఖిలజగచ్ఛ్రేణీ! దయాంభోనిధీ!
స్వామీ! నీమహిమంబు లానిగమముల్ వర్ణింప లే వన్నచో,
నే మూఢాత్ముఁడ నే మెఱుంగుదును? దండ్రీ! భక్తచింతామణీ. ౧

మ. వసుధం బేద యొకండు పెన్నిధి లభింపం బొంగి, యవ్వార్త న
ర్ఘ్యమహాత్మ్యగణ్యరసాయనంబు నొసరింపన్ సంభృతోత్సాహమా
నసుఁ డౌక్రైవడిఁ, గేవలాజ్ఞమతికిన్ నాకబ్బె నీసేవ, వా
ద్యానువద్యంబులఁ జాటుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౨

శా. ఆగంధంబుల కెల్ల జీవము మహాత్మా! నీవు కావే? భవ
త్కారుణ్యామృతకృష్టి నొందు ఫలముల్ గార్యంబు; లే నీదయిన్
భాగంబంటియు వైచి పౌరుషము యావచ్ఛక్తిఁ గావింతుఁ; బ్రా
పై రక్షింపవె సత్ప్రయత్నములఁ; దేవా! భక్తచింతామణీ. ౩

మ. భయమో, మూర్ఖ్యమొ, విస్మయంబొ, మఱపో, వాకట్టొ, యేహేతువో
వయికిన్ గా వెదలోనఁ బుట్టుదలఁపుల్ వావాటమై; యీశ్వరా!
దయసేయంగదె గాంగనిర్ఝరసదృగ్ధారాకవాగ్ధాటి. చం
ద్రయశక్తికిన్ మణులట్లు వెల్వడ; ననంతా! భక్తచింతామణీ. ౪

భగవన్మహిమాదివర్ణనము.

శా. ఓనిర్హేతుకజాయమానకరుణా! యో నిర్వికారప్రభూ!
యో నిర్వ్యాజపరోపకారసుకృతీ! యో నిత్య! యో నిర్మలా!
యో నానాంతరయామి! విశ్వసృజ! విశ్వోపాస్య! విశ్వాత్మకా!
జ్ఞానానందమయస్వరూప! వరదా! సద్భక్తచింతామణీ. ౫

మ. ప్రకటత్వద్గుణరాసులం గొలుచుచోఁ, బాథోధివార్బిందువుల్,
సకలక్ష్మాతలరేణువుల్, గగననక్షత్రంబు, లత్యంతసం
ఖ్యకు నొక్కండుగ, పక్కకైనఁ బరమాత్మా! చాలునో, చాలవో?
యకలంకాంచదనంతభవ్యగుణధామా! భక్తచింతామణీ. ౬

మ. పదలాలిత్యము, నర్థగౌరవము, భావవ్యక్తి, సారస్యసం
పద, నానాద్భుతకల్పనల్, గలుగుకావ్యం బాకవిం బోలె, ని
న్నెదలో మెచ్చి నుతింపఁజేయదె భవత్సృష్టిప్రపంచంబు? మ్రొ
క్కెద, ముద్దాడెద, నీపదంబు లనురక్తిన్; భక్తచింతామణీ. ౭

శా. నాదుల్ వాఁగులు; గోత్రముల్ తృణలతల్; నానాబ్ధు లల్పంబులు; నీ
వాదన్ చెప్పన సంగ్రహించితివి విశ్వం బెల్ల మా మేనులన్;
కాదన్ నీవు మహాద్భుతక్రియుఁడ; వీచోద్యంబులం గన్న, నిన్
వీడం జాలని వెఱ్ఱివాఁ డయినఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౮

మ. ఉదయంబందున మేలుకొల్పి, పగలెంతో ప్రీతితోఁ బెంచి, రేల్
నిదురం బుచ్చుచుఁ బెక్కుమార్లు జగముల్ నిర్మించి, రక్షించి, యా
పద వొందింపుట, నీవినోద మని విస్పష్టంబుగా నిట్లు చా
టెదు గా పల్కితివొ యెల్లవారలకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౯

కుతపఁ

మ. పడుచుల్ వేడుక బొమ్మరిం డ్లిసుకలో బాగొప్ప నిర్మించి, చొ
ప్పడ ముగ్గుల్ సవరించి, యాడుకొని. యాపై నాటగొల్లంబుఁ గ
ట్టడముల్ పాడొనరించి పోవుగతి, వేడ్కన్ నీవు నీవిశ్వముల్
పాడమం జేసి, భరించి, మార్పులను జెప్పన్; భక్తచింతామణీ. ౧౦

మ గుణముల్ మూఁటిని సంగ్రహించుకొని, బొగ్గుం గాగముఁ గంధకం
బును బోరెన్ దగఁ బాళ్ళు వేసి, భువనంబుల్ మేటిలంకాపురుల్
గను నిర్మాణముఁ జేసి, ప్రోచి తుద కొల్లన్ రూపు మాయింతు వే
డ్కను, సృష్టిస్థితినాశకారణుఁడ వౌటన్; భక్తచింతామణీ. ౧౧

మ ఊర్ణనాభుండు నిజాంగకంబు లెటు లట్లల్, లోకముల్ నీవు కా
కల మొత్తన్ బలిఁ దార్తు, లో నడఁతు విచ్ఛామాత్రి; నీకుక్షిఁ జీ
వులు పుట్టం బలె నెన్నియో విముదు బ్రహ్మాండంబు; లాకాశముం
బలె నీ యంతట నిండి యుందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౨

శా. నీసంకల్పమె సృష్టి; నీవు గనుఁగొంటే రక్ష; నీ భ్రూకుటిం
చే సంహారము సూ; మహాత్మ! యిటు గాఁ గీభూమి, యీసాగరం
బీసర్వద్యుతిభూతకోటి, యిఁక వేరేలాగు సర్గంబు గా
నీ, సంరక్షణ గాని సేయఁ దర మౌనే? భక్తచింతామణీ, ౧౩

మ. ఎదురం దండముఁ జేతఁ బట్టుక, నిజార్భకుండు చూపట్టినన్,
దుదకున్ నేనిక లెట్టులో యతనికన్నుల్ గప్పి వర్తింతు; రే
మిది, ని న్నెన్నఁడుఁ గాన కుండియును దండ్రీ! విశ్వ మంతైనఁ ద
ప్పదు నీయానతి; యద్భుతావహము; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ నిముసం బైనను విశ్రమింపఁ డొకచో నీరేజమిత్రుండు; సం
ద్రము దా నించుక మేర మీఱదు; జగత్ప్రాణుండు వీచున్ సదా;
క్షమ సర్వంబు వహించు; నీరదము; వర్షం బిచ్చుఁ గాలానుసా
రము గా; నీ వతిచండశాసనుఁడ వౌట! భక్తచింతామణీ. ౧౫

మ. జగ మన్యోన్యవిరుద్ధవస్తువులతో సంపూర్ణమై యుండియున్
దగవుం, ధర్మముఁ గల్గి వర్తిలుట కాధారంబు నీవే భవా!
వగ సాధింతు మటంచు దుర్మదమునన్ బాపాత్మకుల్ రేఁగినన్,
సిగవూ వాడఁగ నీవు సాధులకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౧౬

మ. ఫలభారంబున వంగువృక్షములను గాపాడంగఁ బో టొగ్గవ
ట్టులు, ధర్మప్రతిపాలనైకరతిఁ గీడు ల్మాఁదుపుణ్యాత్ము న
త్మతి రక్షింతువు నీవ యడ్డపడి; తండ్రీ! ధర్మ మేపారఁ మ
వ్వలనం దోడ్పడ వేచి యుండుదువు గాదా? భక్తచింతామణీ ౧౭

మ. కురియున్ వాన, గాలి, మబ్బులు, మెఱుంగుల్, గర్జలున్, గూడువై
ఖరి, బాగోగులు రాఁగలట్టితఱిఁ, దత్కార్యానుకూలంబుగా
ధరఁ బ్రోగయ్యెను నెక్కడెక్కడనొ నీతంత్రంబునన్; జిత్ర మె
వ్వారు నీచిత్తమెఱుంగ రాఘలఘు! దేవా! భక్తచింతామణీ. ౧౮

శా. నీకుం బ్రేమ సమాన మన్నిటియెడన్; విశ్వంబు సర్వేశ! యీ
లోకంబంతయు సమస్తజంతువుల కెల్లో నిత్య మాహార మీ
వే కావే దయసేయు చుందువు? తండ్రీ! యట్లు గాకున్న, మం
డూకం బేక్రియ ఱాతిలో బ్రతుకు చుండున్? భక్తచింతామణీ ౧౯

మ. శరదీపప్రభముండదటం బాన్పగు చుక్కల్ వోలె, చుక్కల్, గ్రహో
త్కర, మెవ్వానిపవిత్రసన్నిధిని నాకాశంబున న్వెల్గు న
త్యురుతేజంబున, నట్టి నీనిరుపమజ్యోతిర్మయాకార మాం
తరదృష్టిం గను యోగి; యొంప్లెతర మౌనా? భక్తచింతామణీ. ౨౦

మ. వెలుఁ గొక్కండ వఖండ మీవె యభవా; వేవెల్గు, రేవెల్గు, చు
క్కలుఁ, గ్రొక్కారుమెఱుంగు, లర్చులు మొదల్గా వెల్గు లెన్నన్ని నీ
కళలే; యేకమునందుఁ దోఁచెదు ననేకంబుల్ భవన్మాయ; నీ
తెలివిన్ సర్వము నిన్నె కాంచఁదలఁతు బుద్ధిన్; భక్తచింతామణీ. ౨౧

భగవత్సేవ.



శా. వేదం బంతయు లక్షణం, బఖిల మావిశ్వంబు లక్ష్యంబు గా,
నాదిగ్రంథము నీ వొనర్చితివి సర్వార్థప్రదర్శంబుగా;
నో దేవా! యది లెస్సగాఁ జదువ ధన్యుల్, సంశయాపేతులై
మోదం బొందుచు నిన్నుఁ గొల్తు రనిశంబున్; భక్తచింతామణీ ౨౨

మ. మనుజుల్ భిన్న పదస్థు లందఱకుఁ దా మధ్యాహ్నమం దప్పొధిన్
గనుపట్టున్ రవి మూటిగాఁ దలఁప నాకాశంబునం దర్పోధిన్,
నిను ధ్యానించెడువారి కెల్ల నెదుటన్ నీరూపు చూపట్టు, నో
యనఘా! హృద్గగనంబునందు; మునివంద్యా! భక్తచింతామణీ. ౨౩

మ. పులకింపం దను వెల్ల జల్లుమని, యుప్పొంగంగ సర్వాంగముల్,
గళమున్ గద్గదికం దగుల్కొన, వడంకం గాలుసేతుల్, ముద
శ్రులు ముత్తెంబులవోలె రాల, నెదురం జూపట్టుచున్నట్టై. నిన్
గొలువం గల్గుసుఖంబు యోగియె యెఱుంగున్; భక్తచింతామణీ. ౨౪

శా. రారాజున్ నినుఁ గొల్వఁగౌరవము, భూరాజున్ భజింపంగ నే
లా రా సేయుదు? సార్వభౌములును బాదాక్రాంతులై మామలన్
దా రారాధన సేఁత నిగ్గనిరొ కాదా; మేఁకయున్ సింగపుం
గారుణ్యంబునఁ గాన నిర్భయ మగుం గా? భక్తచింతామణీ. ౨౫

మ జలధిం గాలినడం దరించు, ఘనపాషాణంబు దేలించు, సు
జ్జ్వలదగ్నిం గమలాకరాంతరము నోజం జొచ్చి యేతెంచు, ని
శ్చలభక్తిన్ నిను నమ్మి కొల్చునతఁ; డో సర్వేశ! నీసేవకా
పలికిం దుష్కరమున్నదే యొకటి? దేవా! భక్తచింతామణీ. ౨౬

శా. పాపారణ్యదవానలంబు, శుభకృత్ప్రారంభబీజాంకుర
శ్రీపర్జన్యము, కామరోషముఖవైరిక్ష్మాభృద్గారుడం,
ఆపద్ధ్వాంతవిభాకరోదయము, మోక్షానందకందం, బహో!
నీపాదస్మరణంబు జీవులకుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౨౭

మ. తలిదండ్రుల్ బలెఁ దక్కలోఁ గొనుచు వాత్సల్యంబునం బ్రోతు, వె
చ్చెలియుం బోలె సుధామయోక్తులను మా నేమం బెఱింగింతు; కే
వలధర్మప్రభువట్లు నీప్రజలయిబ్బందుల్ దొలంగింతు; ని
న్నెలమిం గొల్వమి మాయభాగ్యదశ గాదే? భక్తచింతామణీ. ౨౮

శా. దేవా! నీ వొనరింతు శిక్షలని భీతిం జెంది, నీపాదముల్
సేవింపన్ దలపోయుకంటెఁ, గరుణాసింధూ! భవత్ప్రాణిర
క్షావైదుష్య మనుక్షణం బనుభవజ్ఞానంబునం గంచుఁ, బ్రే
మావిర్భూతిని నిన్నుఁ గొల్చుట వరం బౌ; భక్తచింతామణీ. ౨౯

మ. తనుఁ బోషించెడుతల్లిదండ్రులయెడన్, దన్నేలుభూపాలుపా
లను, దన్ దిద్దెడునొజ్జపట్లఁ, దనకున్ లగ్గించుసన్మిత్రుచోఁ,
దనతోడౌ నుపకారిశ్రేణి, వేఱొండన్ జెప్పఁగా నే ప్రయో
జన మస్మత్పరిచర్య నీకుఁ; బరమేశా! భక్తచింతామణీ. ౩౦

శా. తానంబుల్, తపముల్, జపంబులు, మహాదానంబులున్, దీర్ఘసే
వానిష్ఠానియమాదు లంతగ భవద్భావంబు రంజింప వే,
వానందాశ్రునిమీలితాక్షుఁడును, సర్వాంగీణరోమాంచ పూ
నీనిశ్చలభక్తిపోలికను; దండ్రీ! భక్తచింతామణీ. ౩౧

మ. పడివేసంగి, కెడారి, బగ్గుమనుకెండన్, మట్టమధ్యాహ్నమ
ప్పు, డుదన్యార్దితుఁ డైనపాంథుఁ డమృతంబున్, నీడయే, గోరునే
పడి, సంసారమునందుఁ దాపముల నోర్వన్ లేనిమర్త్యుండు, నీ
యడుగుల్ దక్కఁ, మఱేమి గోరఁడు గదయ్యా? భక్తచింతామణీ. ౩౨

శా. ఏమం గొక్కనవాఁడు గుక్కలకుఁ దా నేరీతిగా జంక క
త్యానందంబున నేఁగెనో, యటు లనూయాతిన్, జగన్నాథు ని
న్నే నిక్కంపుసహాయుఁ గాఁ గొనుమనం డేయాపదల్ వచ్చినన్
వానిన్ లక్ష్య మొనర్పఁ డించుకయుఁ? దేవా! భక్తచింతామణీ. 33

మ. కవచంబున్ ధరియింప, మేని కది మేల్కాపౌను గాకుండు నా
పావమందుకొ? వ్యాధి నిన్నుఁ దాలిచిన, భూమ్యాకాశ తేజఃపయః
పవనోద్భూతచరాచరంబులను నేభంగంబు దేహాత్మ లోం
దవు; నిన్నంటియు మిందు నందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. 3౪

శా. నాపామర్త్యము గన్న, నాదెసఁ గనన్, నాయశ్రు లుల్ గాంచినన్,
నాసంసారము గన్న, నామనసు గన్నన్, నాధుల్ గాంచినన్,
నీసాంగత్యము, నీసహాయతయుఁ, దండ్రీ! ముఖ్యమం చెంచన
య్యా? పర్మేశ్వర! నాకు నన్ దలఁపు; దేవా! భక్తచింతామణీ. 3౫

మ. అయయో! నిన్ను నెఱుంగ కున్నఁ, బరమాత్మా! మాకు ధర్మప్రవృ
త్తి, యధర్మాభినివృత్తి, కష్టసహనస్థేమాక్తి, యాపన్నివృ
త్తియుఁ, దాపత్రయశాంతి, యభ్యుదయభూతిప్రాప్తి, సత్యానుర
క్తి, యసత్యాతివిరక్తి, ముక్తియును గద్దే? భక్తచింతామణీ. 3౬

మ. నిను నే మిత్త్రునిఁగాఁగఁ జేసికొనినన్, నిక్కంబు, లోకంబులో
నను నా కెవ్వఁడు శత్రు వుండఁ; డఖిలాంతర్యామి వీవే కదా?
యనఘా! నా కెపు డెందు నేయిడుము సంప్రాప్తించినన్, భీతి నొం
దను; నీ వెల్లెడఁ దోడ నుందు; పరమాత్మా! భక్తచింతామణీ. 3౭

మ. ధనికుం డార్జనరక్షణవ్యయములన్, దైన్యంబునం బేదయున్,
జను లిట్లందఱు దుఃఖ మెల్లఁ గొనఁగా, సౌఖ్యంబు, నానందమున్
బని లే రెక్కడ, నిన్ను చేరుకొనరు; నీపాదంబు లేఁ గొల్తు; నా
నిని చిత్తంబుగ నాకు నీఁగదవె; తండ్రీ! భక్తచింతామణీ. ౩౮

శా. నీకారుణ్యము నాపయిం గలుగుపొంగెం, బెద్దకాలంబు నే
నీకు న్నిశ్చలభక్తి సేయవలయుం; నీచిత్తమే వచ్చినన్,
నాకోర్కుల్ నెఱవేర్తువా క్షణమ యత్నం బేమి లేకుండనే;
నీకై వంకను; నాక నే పలుతుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౩౯

మ. త్వరతో నీవు మదీప్సితార్థము ఫలింపం జేయ లే దంచు నేఁ
బరుసం బాడ నిరాశతోడ; నెద విశ్వాసంబు వీడక; నిరం
తరముం నిన్ ధృతిఁ గొల్చువాఁడఁ, బ్రభుచిత్తం బెత్తటి స్వచ్ఛనో!
కరుణాపుండవు, ధర్మమూర్తి వకలంకా! భక్తచింతామణీ. ౪౦

మ. తరువల్ల్యాదుల నైనపుష్పఫలపత్రింబుల్, నదీతోయముల్,
పరిగా నర్పణ సబ్బునయ్యా? యవి యోస్వామీ! పరాధీనముల్;
గరిమన్ భక్తిరసాభిషేచనము నేఁ గావించి, యమ్లానహృ
త్సరసీజార్పణ నీ కొనర్తుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౪౧



సానుతాపప్రార్థనము.



మ. జననీగర్భములోన నుండఁగ విదేశం బేగి, పెక్కేండ్లకున్
జనుదేఁ, దండ్రిని గాంచుబిడ్డవలె, నీసంబంధముం ముందు నేఁ
గన కీవేళ నెఱింగి, స్నేహభయశంకాముత్ప్రియాశ్చర్యభా
జనమై నిల్చితిఁ; జేఁ దీసికొనవే, సద్భక్తచింతామణీ. ౪౨

మ. జనకుం డిచ్చినసొమ్ము దుష్క్రియల వెచ్చంబెట్టి, రోగార్తుఁడై,
తనుఁ బ్రోవం బ్రతిమాలుపుత్త్రుగతి, బోధం బెల్ల దోషైకత
త్పరతం బొన్ని, మహాపరాధి నయి సంతాపించెదం దీనతన్;
వినుఁ గాపాడెదవో దయుండవు మముం దండ్రీ! భక్తచింతామణీ. ౪౩

మ. మనుజుండై పశు వౌటకంటెఁ బశుజన్మం బెచ్చు; నీ వట్లు గా
విని బుట్టించితి వట్లు చేయు మది; హా! నిర్భాగ్యతన్ జ్ఞాన మె
ల్లను వ్యర్థత్వముఁ జేసి నీ విధుల నుల్లంఘించెదన్ నేను; దం
డన కర్హుండను బ్రోవవే నను దయన్; సద్భక్తచింతామణీ. ౪౪

శా. సేవింతున్ భవదీయపాదజలజచ్చింతానుపానంబుతో
దేవా! మందు; భవామయత్వముఁ బ్రసాదింపంగదే మేనికిన్;
బాధావృష్ట్యఘముపాధిపు గగ్గనము, దాహం జేర్చునే వృక్షమున్?
నీ వుండన్ హృది, నాకు వ్యాధిభయ మున్నే? భక్తచింతామణీ. ౪౫

శా. నాతో నిత్యముఁ బథ్యపుష్టికులన్ నంజం దొరంకొంటి, వ
య్యో! తండ్రీ! యసమర్థపేర్మియయిది; నే నుల్లాఘుఁడం గాన నీ
చేతోవీథిఁ దలంచినంతన? ప్రభూ! చేకూర్చవే షడ్రసో
పేతాన్నంబు నివేదనం బిడి కొనన్ నే; భక్తచింతామణీ ౪౬

శా. స్వాదుల్ చేఁదులు సేర్చి నీ యెదురఁ గుప్పల్ వోయఁ బం, డ్లందులో
చేఁదుల్ మేము భుజించి, ఘోరరుజలం జేటొందుచున్నాము; నీ
పాదధ్యానసుధారసం బొకటి దప్పన్ వాని కేమందు లే;
దో దేవా! యది గొల్చి కావవె; కృపాళూ! భక్తచింతామణీ. ౪౭

శా. పాముల్ గప్పలఁ బట్టి మ్రింగుగతి మా పాపంబులే వ్యాధులై,
మా మేనుల్ కబళించు చుండ, విడిపింపం జాలి వీక్షించుటల్,
మామీఁదన్ దయ లేదియో, పసులహింసల్ నీవినోదంబులో,
స్వామీ! కానవె, యార్తరక్షుఁడవు గావా? భక్తచింతామణీ. ౪౮

మ. కరముల్ దుర్గ్రహణాదికర్మముల, నాల్కల్ తుచ్ఛదుర్భాషలన్,
జరణంబుల్ చనరానిచోట్లఁ జనుటన్, జక్షుస్త్వగాదీంద్రియా
త్కారమున్ దుర్నయవృత్తులన్, హృదయముల్ క్రౌర్యాదులన్, మైలయౌఁ;
బరిశుద్ధత్వ మొసంగు మాకు నిన్నుఁ గొల్వన్; భక్తచింతామణీ. ౪౯

శా. క్షేత్రస్వామిని జూడక కుబ్బి పశువుల్ చేన్మేయఁ బడ్డట్లు, మా
నేత్రాదీంద్రియముల్ దురాశలను దుర్నీతిం బ్రవర్తించు, వి
శ్వత్రాణుం బరమాణురూపు, నినుఁ గాంచన్ లేక; నిర్దోషచా
రిత్రా! నన్ జెఱఁ బెట్టకే కరుణఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౫౦

శా. నానార్థంబుల దుర్మదేంద్రియకరీంద్రంబుల్, దురాశావశా
ధీనస్వాంతములై చలింపదక వర్తించున్; సదా త్వత్పదా
లానంబం దనురాగశృంఖలలతోడన్ వాని బంధించి, వి
జ్ఞానాంకూరవరాంకుశం బొసఁగవే; సద్భక్తచింతామణీ. ౫౧

మ. కలువల్, దామరపూవులన్, మడుఁగులోఁ గన్గొంచు బాలుండు, లోఁ
గలలోఁ దెంచక, వాని కందు దిగ మున్కల్ వేయుచందంబునం,
బలుసంసారమునందు భోగపరతన్ మగ్నుండనై, మోహాప
ల్లులఁ దొల్కొంటిని; నుద్ధరింపవె కృపాళూ! భక్తచింతామణీ. ౫౨

మ. జలధిం బోయెడునావచందమున సంసారంబునం దొక్కమా
ఱలమి న్నంధుచుఁ, గూలుచున్ మగల, సర్వావస్థలందున్ భయం
బలమంగా, నెవ్వఁడేమి మూఁడునో యటంచా ర్తుండనై కొల్తు; స
త్పలతన్ వారము సేర్పు బాగుగఁ; బరేశా! భక్తచింతామణీ. ౫౩

మ. అలుకన్ మున్నొకకీడు సేయ; వికఁ జేయం బోవు నా కెన్నఁడున్;
గలుషాత్ముండను, నాదుపాపఫలముల్ గాలానుసారంబుగాఁ
గలుగన్ నే భుజియింతు; నైనను భవత్కారుణ్యపూరంబునన్
దొలఁగుం బంకము లన్ని యంచు నినుఁ గొల్తున్; భక్తచింతామణీ. ౫౪

మ. ఇది మే లియ్యది కీడటంచు మది నూహింపంగ రాకుండుచి
క్కుదశన్, జీఁకటియందు దివ్వె బలెఁ గైకోఁ గర్గా నిన్, సుఖా
స్పద మామార్గము దోఁచు; నేఁచుదురవస్థల్ పంచబంగాళ మౌఁ;
దదమూల్యస్మృతి నిల్పు నా కెపు డనంతా! భక్తచింతామణీ. ౫౫

మ. ఫలవస్త్రప్రసవాదులన్ భవదనల్పప్రౌఢశిల్పంబుఁ గ
న్నుల నానందజబాష్పముల్ దొరఁగఁ గన్గొన్, దేవ! "మా గొంటుఁజేఁ
తల పమ్మాఁ ద్రుటి నిట్టియద్భుతచమత్కారంబు; హా!" యంచు, నెం
జిలి నీ కంజలిఁ గూర్తు, నన్ దయఁ బ్రోవ దోషిన్; భక్తచింతామణీ ౫౬

శా. అజ్ఞానంబున నల్పదుష్కృతము లెన్నైనా యుండునో కాని, నీ
యాజ్ఞన్ మీఱి తెగించి చేసినవియే హా! లెక్కకున్ మీఱె; స
ర్వజ్ఞా! నామది నిప్పులం బొరలఁ దేలన్ బొక్కెడున్; మామకా
వజ్ఞల్ సైఁపవె; పాపవే తలఁ; దేవా! భక్తచింతామణీ. ౫౭

శా. ఎన్నో పాపము లాచరించితిని; న న్నేదారి రక్షించెదో?
నిన్నే తల్లిగఁ, దండ్రిగా, గురువుగా, నిక్కంపుమిత్రంబుగా,
మన్నింతు న్మది, నాయఘంబులు క్షమింపన్ గాని వే; యైన, నేఁ
గన్నీ రోడిక గట్టుఁ గాళ్ళఁ బడితిం గా; భక్తచింతామణీ. ౫౮

శా. తిత్తుల్ జోడమరించి యూఁదుకొలిపిన్, దేవేశ! యిన్నాళ్ళు, ప
శ్చాత్తాపంబునఁ దప్తమై, యిపుడు నిష్కాలుష్యమై, మెత్తనై,
చిత్తం బున్నది; పిండియుం గఠినమై చేటొంద కుండంగ, స
ద్వృత్తిం జేయవె నెయ్యపుంబరుసవేదిన్; భక్తచింతామణీ. ౫౯

శా. పిన్నం గాఁడివాఁడు యింతగ మహాపేన్యాగ్ని మెక్కించుటల్
గెన్నన్ మానవజన్మ ముత్తమము న న్నెత్తించి తీ వజ్ఞ; న
న్నన్నా! హానికరంబు నువ్విమ్మడి; మహాత్మా! కాచి యెట్లుండెదో?
నిన్నే నమ్మిక యున్నవాఁడఁ జుమి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౦

శా. పాపాత్ముండను; పాపసంభవుఁడ; నేఁ బాపంబులే సల్పుదున్;
పాపిన్; పావన! పాపనాశ! నను నిష్పాపుం బొనర్పంగ దే?
నీపాదంబులె దిక్కు గాని యికఁ దండ్రీ! నాకు వే దిక్కు లేఁ;
దాపద్బాంధవ! కావుకావు నను; దేవా! భక్తచింతామణీ. ౬౧

శా. కించిజ్జ్ఞత్వము మేలు కీడనుచునుం, గీడెంతొ మే లంచుఁ, దోఁ
పించుం; గావున మాకు నేర్పఱుచుకో వేఁగిష్టముం గష్ట; మీ
వంచన్ సర్వవిదుండవున్, హితుఁడ; వేయేయక్కఱల్ మాకుఁ బ్రా
ప్తించున్ దీర్పవె వాని నెల్లను; కృపాబ్ధీ! భక్తచింతామణీ. ౬౨

శా. ఏవో యిచ్చియు రాని తొక్కుపడు లట్టిట్టంచుఁ బోర్వెట్టఁ, ద
ర్భావం బారసి తల్లిదండ్రులు స్వసంతానంబు నూరార్పరే?
నావాక్యంబు లపూర్ణభావము లసందర్భార్థబంధంబు; లో
దేవా! యెల్ల సహించి కావు శరణార్థిన్; భక్తచింతామణీ. ౬౩

మ. ఫలవృక్షంబులఁ బండ్లుఁ, బుష్పములఁ బుష్పద్రిచ్ఛటన్, క్షేత్రములన్
బలుధాన్యంబులు గల్గఁజేసితివి, దర్భాభంబు శూన్యంబ కా;
యిలలో నన్ను నవంధ్యుఁ జేయఁగదవే యీశా! భవత్కల్పికిన్
జెలువై యీ ఫలసత్ఫలం బొసఁగి; తండ్రీ! భక్తచింతామణీ. ౬౪

మ. ధనముల్, ధాన్యము, లిండ్లు, వాకిటులు, గాంతల్, సంతతుల్, వస్తువా
హనముల్, దోఁటలు, దొడ్లు, భూములు, సమస్తైశ్వర్యముల్ గూడ నీ
యనుకూలత్వము లేనియప్పుడు మహానర్థంబులౌ, దుఃఖవ
ర్ధనముల్; గాన నొసంగు దీవన; లనంతా! భక్తచింతామణీ ౬౫

మ. ఇది మే లియ్యది కీడటంచు మది నూహింపంగ రాకుండుచి
క్కుదశన్, జీఁకటియందు గన్వె బలెఁ గ్రుక్కుఁ గన్గొనన్, సుఖా
స్పద మార్గము దోఁచు; నేఁ చెదురవస్థల్ వంచబంగాళి మూఁ;
దదమూల్యస్మృతి నిల్పు నా కెపుడు; దనంతా! భక్తచింతామణీ. ౬౬

శా. దూరస్థంబు నగాగ్రసంస్థిత మెటుల్ దోఁచు న్సమీపస్థమై,
ట్లారీతిన్, గతమాగతంబుఁ బ్రకృతం బట్లుఁ గన న్నీకు; నో
నీరేజాప్తహిమాంశునేత్రయుగళా! నేఁ గూడు కార్యంబ; నా
నేరంబుల్ క్షమియింపు; గోదుడుప్రతతంద్రీ! భక్తచింతామణీ. ౬౭

మ. తలిదండ్రుల్, గురువుల్, సహోదరులుఁ, గాంతాసంతతుల్, బంధువుల్,
చెలు, లర్థుల్, పరిమోపకారు, లతిథుల్, శిష్యుల్, ప్రభుల్, భృత్యు, లా
ప్తులు, దీనుల్, వికలాంగు లిం దెవరి సేరూపంబులన్ జూడఁగా
వలె, నన్నట్టులు దిద్దు వారియుడ; దేవా! భక్తచింతామణీ. ౬౮

శా. శారీరావయవంబులుం బలెఁ, బృథక్స్వామ్యస్థశానోన్యస్థవి
భావాపేత మిథస్సహాయములు గా, సర్వేశ! కల్పించి తీ
వౌం! స్థావరజంగమాత్మకసమస్తాజాండముల్; మ మ్మెట్టుల్
చేరన్ వ్యాఘ్రవరమ్మ? ముంచ కది తండ్రీ! భక్తచింతామణీ. ౬౯

మ. పవనుం దాకుఁడు గాలిచేత బలె, విశ్వంబందు జంతూత్కరం
బనఘా! మృత్యువుచేత గాల్పఁబడి, మన్నై పోయెడున్; మోక్షసా
ధన మీ మేను వృథా నశించు నని సంతాపించెదన్; వేగ మీ
తను విత్తించినమే లొసంగు; పరమాత్మా! భక్తచింతామణీ. ౭౦

శా. పగ్గాలం బలె నాసల న్విషయముల్ బంధించి తన్నీడ్వఁగా,
సిగ్గింతైనను లేక, సంతసిలు నాచిత్తంబు; తద్బంధముల్
త్రుగ్గై నిత్యసుఖంబుఁ బొందు తెరువున్ జూడంగ లేకున్న; దీ
యొగ్గు న్మానిపి, తిన్నఁజేయు మది; తండ్రీ! భక్తచింతామణీ ౭౧

మ. ఒకడి యన్నం గబళింప నోరు దెఱచున్; గష్టం బనన్ మూయు,'' న
న్నడి సత్యంబ; సుఖంబు లానపడెడున్; యుక్తక్రియల్ గట్టు; నీ
చెడుచిత్తంబును దివ్యనీటిపడికిం జేఁపం బలెన్. నీదుక
ట్టెడ కెప్పంబడఁ జేయవే దయ నఖండా! భక్తచింతామణీ. ౭౨

మ. అనఘా! నీవెఱ వన్న సేతువు, దృఢంబై చుట్టినం గాక, నా
మన పశ్చంచలవారిపూర మిఁక నెమ్మి నీతమార్గంబులన్
జన కుండున్? పరమాత్మ! యెప్పు డెట దుష్కార్యంబు నేఁ జేయఁగో
రిన, నీ వప్పుడ తోఁచి మాన్పు మది; తండ్రీ! భక్తచింతామణీ. ౭౩

శా. నాయం దొప్పులుఁ దప్పులుం గలుగు నిన్నేఁ బట్టి; కాఁబట్టి న
న్నే యంశంబున కే నొరుల్ వొగడ, నిన్నే యంచు మోదింతు; న
న్నే యేరేఁ దెగడంగ, నన్నసుము, మాయింపంగ నాతప్పు, ని
న్నాయయ్యా! బతిమాలుకొందుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౭౪

మ. పదిలంబై యుఱుతఁ దనర్చుసరముఁ; బల్కొటులఁ విస్మృతిఁ
బడుకం బూనినవానిచందమున, నే విజ్ఞానహీనుండ నై,
హృదయాంభోజమునందుఁ దేజరిలు నిన్నెందెందొ భావింతు; నె
మ్మది నిం జూడఁగ జ్ఞానలోచనము నిమ్మా; భక్తచింతామణీ. ౭౫

శా. ప్రాణాపాయమునందు వీడుదురు భార్యాపుత్రమిత్రాదులుఁ;
బ్రాణత్యాగమునప్పుడున్ విడువ వాపద్బాంధవా! నీవు; నా
ప్రాణం బస్థిరః; మంత్యవేళ నను సక్రాంతుఁ, భవద్ధ్యానపా
రీణస్వాంతు నొనర్పు; మోయఘవిదారీ! భక్తచింతామణీ. ౭౬

మ. గెలిపింపంగదె ధర్మ మెల్లపుడు; రక్షింపంగదే దీనులన్;
గొలిపింపంగదె నీపదాంబుజములన్; గుయ్యాలకింపంగదే;
తలఁపింపంగదె నీదుప్రేమ; మపరాధంబుల్ క్షమింపంగదే;
వలపింపంగదె నిన్నుఁ జక్రి మెద? దేవా! భక్తచింతామణీ. ౭౭

శా. ధర్మాఖ్యంపుఁ బునాదిమీఁదఁ గద ధాతా! సర్వలోకంబులన్
నిర్మాణం బొనరించినాఁడవు; సహింతే మూలబంధం బయో
దుర్మార్గుల్ చెడఁ గ్రొచ్చుచుండఁ గని తద్ద్రోహంబు, బ్రహ్మాండముల్
నిర్మూలక్షితిజంబు లౌఁ గదవె తండ్రీ! భక్తచింతామణీ. ౭౮

భగవదుపకారస్మృతి.

శా. ప్రాలేయాచలతుంగశృంగములపై భాగంబునందుండి యీ
భూలోకంబున దూఁకు వాహరఝరిం దుంపు లెన్ని సంధిల్లెనో,
యా లెక్కన్ సరి దెల్పమేటిగణకుం దక్షుండో, కాకేఁ డిఁకన్
జాలుం దేవ! భవత్కృతోపకృతు లెంచన్? భక్తచింతామణీ. ౭౯

శా. ఎన్నో తప్పను ప్రాణగండములు నా దేయత్నమున్ లేకయే;
చెన్నంటుల్ చెఱుపం దలంచిన, లభించెన్ మేలు లెన్నేని; నీ
కన్న న్నీవని కింగారణం బెవరు పైగాఁ? బిల్లలం దల్లిలా
గెన్నం డేమఱ; వెట్లు ని న్మఱతుఁ? దండ్రీ! భక్తచింతామణీ. ౮౦

శా. అన్నంబం దుదకంబునందు, గృహశయ్యాయానపీఠంబులం
దు, న్నానావిధలీలలం, దఖిలమందు న్మృత్యువే తోఁచు; నో
యన్నా! మాకు నిమేషమున్ బ్రదుక శక్యంబే స్వశక్తిన్ భువిన్?
న న్నీవే బ్రతికింతు గావఁగ లవంతా! భక్తచింతామణీ. ౮౧

మ. ములుతోడన్ ములు పుచ్చునట్లు; కరుణాంభోరాశి! నాకీదులం
బలుమాఱీవు దొలంచినాఁడవు మహాపత్తుల్ ప్రయోగించి; నేఁ
డెలియన్ లే కుపకార మప్పటిమహత్త్వన్ దూఱితిన్ ని; న్నయో!
తులువన్, సైఁపవె నన్ను దీనజనబంధూ! భక్తచింతామణీ. ౮౨

శా. స్పందంబుల్ మొదలౌనిమిత్తములచే, స్వప్నాదులన్, సన్నగా
ముందే నాకు భవిష్యదర్థములచోద్యం దెల్పు; దక్కొట ని
ష్టంబుల్ రాఁగల వన్న, ని న్మఱలఁ బ్రార్థించి, నీచాటునన్
మందున్ వానికిఁ గానరాక; పరమాత్మా! భక్తచింతామణీ. ౮౩

శా. ఆపత్సింధువునం దగాధ మగుచో నట్టిట్టు నేఁ గొట్టుకోం,
చేపట్టం గన కాపి రాదక భయాధీనుండనై, యార్తర
క్షాపారీణ! కృపానిధీ! యభయహస్తం బీవె దేవా! యనన్,
నాపై నెవ్వ గదల్పవే దిగులు డిందన్? భక్తచింతామణీ. ౨౪

శా. ఏ డేండ్లప్పుడు నాదుతండ్రి, పదోకొం డేండ్లప్పు నాతల్లి, సై
దోడు, న్నన్నను, నీపదాబ్జములపై దుఃఖించుచున్ వైచి పో.
నాఁ డారంభము, తండ్రి, తల్లి, గురుడున్, దైవంబునై, మాకు నే
కీడు న్మూఁడక యుండఁ బోషణ మొనర్తిన్; భక్తచింతామణీ. ౨౫

మ. ఇఁకసిద్ధాంజన మిచ్చి యంధతను మాన్పన్, విష్ణు సేవింపఁ ద
త్పరతన్ మానవుఁ; డక్షు లాదిగను సర్వం బిచ్చి రక్షించునిన్
స్మరియింపం, డకటా! కృతఘ్నతను; యజ్ఞానాంధకారప్రథన్
వరియింపంగదె మాతమోభరము; తండ్రీ! భక్తచింతామణీ. ౨౬

మ. నిముసం బేమఱితేని సమస్తజగముల్ నిర్మూలమౌఁ గావఁ బో,
స్వామి! నీ తెవ్వలు వాల్ప నెవ్వడును; నీ కన్యంబు నేదిక్కుఁ గా
నము, నీభక్తులవిన్నపంబు లెవి యైనం బ్రేమ నాలించి నే
మము చేకూర్తువు; నిన్ను గొల్చెద మహాత్మా! భక్తచింతామణీ ౨౭

మ. నిదురం గల్పన చేసి, దానిఁ బలెనే దేహంబు, డెందంబుఁ, బ్రే
మ్యుదయంబున్ సత్క్రియ సల్పెడుగతిన్, దుఃఖాదులన్ సర్వదా
మది, మై, సోఁకక యుండ, మాకు మఱి వస్త్రంబున్ బ్రసాదించె; తి
ల్లెది నీసృష్టి, జగద్ధితార్థ మది; తండ్రీ! భక్తచింతామణీ. ౨౮

మ. "అడుగ న్మానవుఁ బెట్ట దమ్మ" యను సామ్యం బారయన్, నీకు మా
యెడలం గల్గినప్రేమకు న్మితులఁ దండ్రీ! యద్భుతం బయ్యెడున్;
బుడమిన్ మే మదయుంబు గాకముందె, భూతేశ! కల్పించవే,
కుడువం, గట్టఁ, దోడన్, సమస్తమును మాకున్? భక్తచింతామణీ. ౨౯

మ. ఆయారే! మే మతిమార్గచిత్తులము గామా? కన్ను, గాల్, గూడు, గు
ద్దరము, లే క్షాంతిని బొందువాండ్రఁ బలెఁ గుండ్రిం గాంచుచున్, మాకు న
ష్టరూపవస్థల్ దొలఁగించు నీదయకుఁ దుష్టిం బొంద, కళ్యాణ నై
ష్ఠ్యము వాంఛింతు; మ దెల్ల నేమిటికిఁ? దంగ్రీ! భక్తచింతామణీ. ౯౦

ఉదయప్రార్థనము.

మ. అవివేకాంధతమోనిరాకరణదివ్యజ్ఞానచక్షుఃప్రదా!
భవరోగార్తమహౌషధీవరవరా! జగద్బాహ్యాంతరవ్యాపకా!
రవికోటిప్రతిమాన! నైగమశిరోరత్నాయితాంఘ్రిద్వయా!
భువనాధార! పురాణపూరుష! స్వయంభూ! భక్తచింతామణీ. ౯౧

శా. శీతవ్యాఘ్రమరీచిగుచ్ఛశిఖలన్, సమ్మార్జితం బయ్యెడుం
జేతోవ్యోమతమఃపరాగము; వినిద్రానంబు మద్దృష్టికిం
బ్రాప్తం బక్షిసరోజకుట్మలదళాగ్రంబుల్ గదల్చెన్; మహా
శాతండంబున కృతిపతిఁ దెగయున్; సద్భక్తచింతామణీ. ౯౨

మ. అపవిం బొంతిన కెంత వాతపము, నూత్నాంకూరమున్, మోకయున్,
జిగురుల్, గొమ్మలు, నాకులుం, బువులుఁ, బిందెల్, గాయలుం, బండ్లు, ను
డ్డుగ మావృక్షము నైంద్రిజాలికునలెం బన్నద్రి మేల్కొల్పి, తే
యపరూఢం బగు విశ్వముం దెలుపు; దీశా! భక్తచింతామణీ. ౯౩

మ. జనసంచారము పూర్తిగా నడఁగి, నిశ్శబ్దంబుగా నున్న న
త్తనము న్యామికుపోలికన్, దివయసంతానంబు గాఢప్రసు
ప్తిని లీనం బగు రాత్రి యెల్ల, జడ మా దేహంబు జాగ్రత్తతో
ననపాయంబుగఁ గాచి వాఁడవు గదయ్యా? భక్తచింతామణీ. ౯౪

మ. చనుఁబాల్ గ్రోలిచి, తొట్లలో నునిచి, పజ్జ న్నిల్చి జోకొట్టుచున్,
గను మాయమ్మ, గను గర్భి తల్లి, నినువుం గాపాడుచుందాన. భో
జనముం, దల్ప మనుగ్రహించి, పవనస్పర్శంబునన్ నిద్రపు
చ్చి, విసిం గావలి గాదె మాకు? కుమారా! భక్తచింతామణీ. ౯౫

మ. మును నే భ్రూణమ నౌచు, మాతృజఠరంబుం జొచ్చి యున్నట్లు, త
య్యాజ రేయెల్లను నిద్రిసుండి యుదయం బైనట్లు మేల్కాంటి; నా
కనులం బావజగంబుఁ గన్గనక మున్, గన్గొందు మే లొందఁ, బా
వనముల్ తావకపాదపద్మములు; దేవా! భక్తచింతామణీ. ౯౬

మ. తిరుశాఖం గుసుమంబులుం బలె, భవత్కారుణ్యమూలంబునన్,
వరదా! మదిసనం జనించినలవద్వాక్యంబులన్, నీపదాం
బురుహద్వంద్వము విశ్వరూపా! యిదె నేఁ బూజింతు నీవేకువన్ ;
బరిపాలింపవె పాపముల్ పొరయ కుండన్; భక్తచింతామణీ. ౯౭

శా. గూఁటం బిచ్చుకకందు పిల్లపు డనుంగుందల్లి ధ్యానించుచున్,
దోఁటి న్విచ్చు వడేమి తెచ్చినను. సంతోషంబు, శ్వాసమున్,
బాటిల్లంగను; నట్లు నీడల మద్భావంబు గావింప, ని
ష్కౌటిల్యాత్మతఁ గొల్తు నిన్నదయ; మిత్రా! భక్తచింతావణీ. ౯౮

మ. ఎరకుం బిల్లలఁ దక్కి కోడివలె, మా పెన్మందెఁ బగ గ్రీష్మ దీ
శ్వరఁ; మేలోర్వక మాయగద్ద యొడఁబాపం జూచెడి న్మమ్మ; ద
త్ఖరపాదాహతి సోఁక కుండ, నను రెక్కల్ గప్పి కాపాడ, నీ
చరణద్వంద్వము నాశ్రయింతును సదా; సద్భక్తచింతామణీ. ౯౯

మ. తెలవారెన్; గను చూడఁగల్గె; నయినన్, దేవ! జగం బంతటన్
జలదచ్ఛన్నతమఃకుహూరజని నెచందం బటుల్ ముందుని
న్నలనే మున్నది గాన రాదు; నను నంధప్రాయు. భర్గంబుగా
మెలఁగింపంగదె జ్ఞానమై యెపుడు; స్వామీ! భక్తచింతామణీ. ౧౦౦

సాయంప్రార్థనము.



శా. భావాతీత! భవాబ్ధిపోత! కరుణాపారీణ! దీనావనా!
సేవాప్రీత! పరాత్పరా! శుభకరా! చిద్రూప! సర్వేశ్వరా!
దేవా! నిత్య! నిరామయా! నిరుపమా! దివ్యాద్భుతప్రాభవా!
జీవాధార! ముముక్షుహృత్స్ఫుటనివాసా! భక్తచింతామణీ. ౧౦౧

మ. కొలఁకుల్లోని కులాయకూలములు పుల్గుల్లోవరె, మాయాఘనుల్
దేలింపం జేసెర, నీనామసంకీర్తనంబుం జేరుకొన్నారు వి
గ్రతి మాగీయులు; కోఁటిమాఁడతిలం ద ప్పొప్పులే మున్నవో,
రేలుకో నీ; కపరాధముల్ సయిఁపు; తండ్రీ! భక్తచింతామణీ ౧౦౨

మ. మునిమా పాటలు మాని, బిడ్డఁడు గృహాంబుం జేర, పై నిండ నం
టిన పెంధూళికిఁ బల్ల యోచకుడి, వానిం బోఁరు కాడింపదే?
దిన మెల్లం గల పంబులే సలిపితిం; దేవా! మహాపాతకిన్;
నను ధాతాత్మునిఁ జేయవే కనికరంబునన్; భక్తచింతామణీ. ౧౦౩

మ. ఎదురన్ భూతపిశాచముల్ నిలుచునట్లె, ఘోరదుష్కృత్యముల్
హృదయాదర్శనమందు బింబితములై, యీ రేయి నాకుం టెకన్
బెదురం జూపెదు నంచు బెగ్గిలుచు, నే నీనామమంత్రంబు ముం
గిట దుర్యోచ్చాటనకై జపించెదను; తండ్రీ! భక్తచింతామణీ. ౧౦౪

మ. ఉదయంబుం గాది, మహోత్తరోద్యత్కృపను రెన్నో చేసి తీ పీశ్వరా!
వెద సైతం గదలింప శక్తులమె దేవా! నీ కృపేక్షించినన్?
సదయా! కంటికి రెప్పలా గనుచు నీవుం బీవు తోడ్డాటచే,
మదిసం బట్యోసు సేఁదు; కైకొను నమున్స్వల్? భక్తచింతామణీ. ౧౦౫

శా. వేల్పుల్ దంచినటుల్, మదీయకరణంబుల్ స్వస్వశక్తిన్, దినం
బెల్లం జూపెను నీరసక్రియలయం; దీశా! వృథా గాసిలెన్;
దల్లోపంబులు సైచి, భద్రముఖనిద్రం జేర్చి రక్షింపవే,
యుల్లం బిప్పుడు వేఁడెదన్ నినుఁ; గృపాళూ! భక్తచింతామణీ. ౧౦౬

మ. ఇను వస్త్రాద్రికిఁ బంచి, చీఁకటిని భై లెక్కించి, తమ్మిన్ మొగి
డ్చినలా, గీనిపి తెల్విఁ ద్రోలి, నిదురం జేపట్టి రప్పించి, నా
కనుల న్మూయును; నీకుఁ గాలవికృతుల్ గా పన్నఁడుఁ; గాన, శ్రీ
మను గాపాడవె నన్ను నేయి; పరమాత్మా! భక్తచింతామణీ. ౧౦౭

మ. వెలుఁగున్, జీకటి, నీకు నొక్కటియ నూవే; యిల్లకే చీఁకటిన్
దెలియం జాలినకన్ను లిచ్చితివి; తండ్రీ! నీకు లేకుండునే;
వలు నైనం గనవచ్చుఁ జీఁకటిని, గొంప న్మించి; నీకంటికిన్
గలదే మాటు? మనంబె చూచెదు గదన్నా? భక్తచింతామణీ ౧౦౮

మ. పరదేశంబున కేగుచున్, జనుఁడు యావద్వస్తుసామగ్రియున్,
బరమస్నేహితుచేతి కిచ్చి చను విశ్వాసంబుచే; నట్లు ని
ద్దుర వోఁ బండిన నేను, నా తెలివియున్, స్థూలంబు, సూక్ష్మంబు, నీ
కరమం దుంచితిఁ; జింత లేదు మది కింకన్! భక్తచింతామణీ. ౧౦౯

మ. తెలివి న్నీవిని వాడుకొ న్మనముఁ జేరిత్వ న్నీవు నా కిచ్చిన
వ్రతల, నే నిద్దుర వోవుచు న్మరల నిచ్చే నీకు నర్పించితిన్;
వెల హెచ్చైనవి పాడు చేసి తని వాని న్నీవె కైకొందొ? న
త్పలకన్ వెండియు బాగుఁజేసి యిడుదో; సద్భక్తచింతామణీ. ౧౧౦

మ. బడలె న్మేన్; సకలేంద్రియంబు లలసెన్; ప్రాణంబు లాయాసముం
బడెఁ; గొండంతలు బర్వులై నిలక నెప్పుల్ జాలెడున్; రేణువుల్
వడిన స్తోఁ గనులన్; జగంబు ముసుఁగున్ ధ్వాంతంబు; వాకుల్ తడం
బడెడున్; బూనెడు నిద్ర నన్నుఁ శరణు దేవా! భక్తచింతామణీ. ౧౧౧

ఆశీస్సు.

మ. "ఫలవృక్షంబులఁ బండ్లు, బాష్పము" లటన్ బద్యంపుమత్ప్రార్థనల్,
ఫలియింపించితి వీశతం బిటు రచింపం బద్యముల్; గాన నా
వలయున్ సత్కవిపర్వ బిడ్డ లిడుదుర్ బహ్లాదనామంబు; వ
ర్ధిలు నీచే వరఁ జెల్లఁ శ్రేయములఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౧౧౨

మ. తనువుండంగ నొనర్చుకోవలెఁ గదా, ధర్మప్రవృత్తిన్ నరుఁ
డనుమర్థుండ; మహాకృతిల్ సలుపలే; నాచంద్రతారార్క ము
ల్లసిలన్; నే శతకామరిప్రసవమాలన్ గాన్క గావించెదన్;
ఘనరాయగ్రథితార్పితంబు గొను; దేవా! భక్తచింతామణీ. ౧౧౩

భక్తచింతామణి.

శ్రీ శతకము.

ఇష్టదేవతా ప్రశంసనాదికము.

శా. శ్రీవిశ్వోద్గతిహేతువై, నిరవధిశ్రీయుంబువై, శీతల
శ్రావిర్భూతి జలంబులందు బలె, నాశ్లేష్యవాప్తి వహ్నిం బలెన్,
గావించెన్ సుఖ మెల్లజంతువులకున్ వ్యాపారవిశం బెవ్వఁడో,
యావేల్పు న్నిను సన్నుతింతుఁ; బరమాత్మా! భక్తచింతామణీ.

శా. ఛందోవ్యాకరణాదిలక్షణవిశేషజ్ఞానలేశంబు నా
యందుం గల్గకయున్న, చిన్నతనముం దర్కించి పద్యంబు ల
వ్పందపేర్మిను, కొంది నేఁ దుడువనిమత్సృత్పంచరిదాయాదులన్
మందుల్ గాన స్ఫలికింతు నిన్నుతించి వింతల్; భక్తచింతామణీ. ౨

శా. నాలో నాకె మహాద్భుతం బగు జగన్నాథా! త్వదీయక్రియల్;
నేల న్నాటినమాత్రబీజము వలెన్, నీ పూవు నాయందు నుం;
తేలా గానది ముం దెటుంగ నది; యొక్టే నీకృపం బద్యమై
వాలింపం జక్కనిపూలమొక్కవలె; దేవా! భక్తచింతామణీ. ౩

మ. జనకుం డీప్సితవస్తు వ్రంచుకొని హస్తంబం, దదో చెప్పి, యి
ట్లని వ న్వేఁడిన నీ కొసంగుదును దాయంబం బ చదివ్పించు బి
డ్డని చే; నట్లు పరా లిడం దలఁచి, మాట లొనినా కేదో యా
వాను దోఁపిం; తడిగించుకొందు; పరమాత్మా! భక్తచింతామణీ. ౪

ఈశ్వరస్తవము.

మ. ఒకట స్వేద్భోకఁ దిట్లు పెక్కువిధి, పై కొక్కండు గన్పట్టుచి
త్రకరండం బెదఁ దోఁచు, గోదవి, నిశాంతంబున్, శరీరంబు, నం
దొకమాత్మంబుకు గారణం బగయ; నోహో సృష్టి! యన్నింట నుం
దుకడా లో వెలి సాక్షివై; సుజనబంధూ! భక్తచింతామణీ. ౫

శా. వ్యోమంబున్ గ్రహతారకావళి, నిలం బుష్పాళిఁ, గై సేసి మున్,
స్వామీ! నీవు కృపాకరీశ మిట చేసాఁ దైతివో రోదసిన్,
నీమాహాత్మ్య మహో! యలం క్రియ యటే నేఁడున్ గనన్ వచ్చుఁ; ద్వ
ద్ధామం బారయ నిత్యశోభన; మనంతా! భక్తచింతామణీ. ౬

మ. తనునా లీఁగలకాళ్ళకుం దగిలి బంధం బర్యాయముం గాని, గూఁ
టను వెందుం జరలాడుచెద్దమెయి గంటం గాన; మట్లీ వొన
ర్చినయీలోకము నీకుఁ దాఁక దెవ్వఁడుం; గ్రీడింతు వీ విందు; విం
త! నమంబోఁటికిఁ గాలిబొంద; పరమాత్మా! భక్తచింతామణీ. ౭

శా. వేలున్, లక్షలుఁ, గో, ట్లసంఖ్యములు, నబ్ధిన్ వర్షధారాళులై,
ట్లాలాగెందుఁ దదంశముల్ గనుకఁ దాదాత్మ్యంబు దా మొందునో
కాలం బైనపు డాత్మ, లాపరము నేఁ గాంతున్, జగద్యంత్రకున్
లీలం ద్రిప్పెడుకీలుగాని నిజుఁ; దండ్రీ! భక్తచింతామణీ. ౮

శా. ఏయాకుం డెలుగన్నరాకులను నా న్నిన్నైన్, మహాశిల్పులున్
జేయన్ లేనివిమాలనుగూండ్లు క్రిమిచేఁ జేయించి, యందుండి యం
తో యండం బగుజాతుఁ జిల్కలను బ్రాదుర్భావ మొందింతువో,
యాయాత్యద్భుతకర్త వీ వెవఁడ; దేవా! భక్తచింతామణీ ౯

మ. ఎవరత్యద్భుతమే మొనర్చినను, దా మెంతేని యుద్గ్రంథముల్
కవనం బల్లిన, వ్యాఖ్య చేసినను, సంగ్రామప్రసంగంబులం
దారిం గెల్చిన, విస్ఫురన్మహిమ లెన్నేఁ జూపినన్, లోకమం
దవి యన్నింటికి నీవ శిక్షకుఁడ; వీరా! భక్తచింతామణీ. ౧౦

మ. మొయిలుం జంద్రుఁడుఁ జుక్క లొండొకటిపైఁ బొల్పొంగనుండవ్వగా;
నయినం జూచుట కన్ని యొక్కెడన యున్నట్లవ్వి గన్పట్టు; బ్ర
హ్మయు, విష్ణుండును, రుద్రుఁ డీవు సములా? యత్యున్నతస్థుండ వ
య్యయ! నీ వందఱకు న్నియంతవు గదయ్యా; భక్తచింతామణీ. ౧౧

మ. జగముం జూచిన, దేహముం గనిన, దేజస్పూర్ణ మూర్ధ్వంబు; ము
ట్లగుటం జిక్కులు దేవదేవ! భవదీయాస్థానసింహాసన
స్థగితప్రోజ్జ్వలవజ్రరత్నములు నే శంకింతు; సర్వోన్నతం
బగ నీ వుంటను గాద కొల్వు నఖిలంబున్? భక్తచింతామణీ. ౧౨

మ. నరకంబుల్ హరిచందనద్రుమములీపృథ్విం; దృణం బెల్లచో;
నరు దెంతో కనకంబు; చౌకిసుము; మణ్యాకర్మంబు లిక్లేగదా!
పరికింపఁ బ్రయోజనానుసరణిం ద్రవ్యస్థితి దీపించు; న
బ్బుర మీ వెంతటిబుద్ధిశాలివో! వ్యయాంభూ! భక్తచింతామణీ. ౧౩

శా. రాకాశారదచంద్రచంద్రిక, మహోగ్రగ్రీష్మమధ్యాహ్నదు
ర్లోకాదిత్యనుదుస్సహాతపముఁ, గారుణ్యప్రతాపంబు లే
లోకారాధ్యున, కామహాప్రభుని నాలో నిమ్న న్యసింతు, మా
హైకావాప్తికిఁ, బాపశాంతికిని; దేవా! భక్తచింతామణీ. ౧౪

మ. జ్వలనజ్వాలలకన్న, మృత్యుముఖదంష్ట్రాశ్రేణికన్నన్, విశృం
ఖలకల్పాంతపయోధరస్ఖలితనిర్ఘాతాళికన్నన్, మహా
జలరాశ్యుత్థితబాడబానలశిఖాజాలంబుకన్నన్, భయ
స్థలముల్ నీబొమముళ్లు గావె? పరమాత్మా! భక్తచింతామణీ. ౧౫

మ. దానంబందు దధీచిఖేచరశిబుల్; త్యాగశకానీనసం
తానాంభోధరకామధేనువులుఁ, జింతారత్నమున్, ముఖ్యముల్;
నే నం దొక్కట నిన్నుఁ బోల్చితిని; దండ్రీ! నైఁవు దాతవ్వ; మా
తానందప్రద! నీకు నీవె సరి; దేవా! భక్తచింతామణీ. ౧౬

మ నృపుచిత్తం బొకరీతి నుండఁ, గ్రియ వేఱొకలాగు గావచ్చు; వా
విపనల్ వేసురిమీఁదుగా జరిగెడుఁగా; విశ్వేశ! నీయిచ్ఛకున్
విపరీతంబు ఘటిల్ల, దంతికును నీవే గాక; నాపై భవ
త్కృపయున్నన్, జెలు వెట్లు గాకగునకో? దండ్రీ! భక్తచింతామణీ. ౧౭

మ. సమయం బక్కట లేదు; కేళోకవాక్యావయ్యమున్ వల్దు; లం
చము పంతం బనరాదు; గొప్ప, కోలఁ, దెంచం గూడ; దోరోరి! యుం
తమహారాజవు నిందు వాదరముగన్ మాదీన్నపం; బెల్లడం
బము వల్ప్రాధిపులందు తోఁచుఁ; బరమాత్మా! భక్తచింతామణీ. ౧౮

శా. ఆశాబంధము లన్ని యూడ్చి, యనురాగాగ్రప్రవాళాళి సెం
తోషోద్భిన్న ఘటించి తోరణములన్, దుష్టి స్వాధారేచన
పాత్రీ స్తమ్భం బొనగూర్చి, భక్తిమయదీపం బుంచుమానిందాత్మా
త్కోత్కర్షంబుల్ గద వాసయోగ్యములు నీకున్? భక్తచింతామణీ. ౧౯

శా. దూ డంబే యని యూర్వ శాక్రటను, దోడ్తో దేహ వంభా యనన్;
గూడం బాలును వర్పె మొ దరిగినన్; రూపింప నీవానిపై
